
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 27 మే 2024 8 పేజీలు

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై
# పోలీసుల కొరడా..

- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
- 3 కేసులు నమోదు
- ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళే వారిని మోసం చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**సూర్య రాజన్న సిరిసిల్ల.**
జిల్లాలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. శనివారం సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ముగ్గురు నకిలీ ఏజెంట్ల పై కేసు నమోదు చేశారు.తంగళ్లపల్లి మండలం సారంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ (53),రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బొండు అంజయ్య(55),గంబిరావుపేట్ మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి రాములు( 39) లపై కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఎజెంట్ లు జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి విజిట్ వీసాల పై ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తున్నారన్నారు. ఏజెంట్లను నమ్మి విదేశాలకు వెళ్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడమో,లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతున్నాయని ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా నకిలీ ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోతే నేరుగా పోలీసులకు పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. బాధితుల పిర్యాదు (మిగతా 2లో)



# ఆగని అక్రమ ఇసుక రవాణా

- ఇసుక మాఫియాకు సహకరిస్తున్న క్రింది స్థాయి పోలీస్ సిబ్బంది
- గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును దిక్కరిస్తు ఇసుక తోడుతున్న వైనం

**సూర్య, వీణవంక**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి, మాల్లారెడ్డిపల్లి, కోర్కల్, చల్లూరు, కొండపాక గ్రామాల మానేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. మానేరు వాగు నుంచి ఇసుక తోడవద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కొంత మంది అధికారుల సహాయంతో ఇసుకను ఇష్ట రాజ్యంగా తోడుతూ అక్రమ ఇసుక రవాణా చేపడుతుంది. మండలం నుంచి హుజురాబాద్ మీదుగా హన్మకొండ, వరంగల్ వంటి పట్టణాలకు తరలిస్తున్నారు. పోలీస్ శాఖలోని కొంత మంది క్రింది స్థాయి సిబ్బంది ఇసుక మాఫియాతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. ప్రతి నెల కొంత మంది క్రింది స్థాయి అధికారులకు నెలవారి మాముళ్లు ఇసుక మాఫియా వారు అందిస్తున్నట్లు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. మాల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఇసుక రిచ్ లో ఉన్న మైనింగ్ అధికారులే అక్రమ ఇసుక రవాణకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు చెల్లించిన టాక్టర్ల యాజమానులకు ఇసుక తోడేందుకు అనుమతులు ఇస్తున్నట్లు పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నాతాధికారులు స్పందించి ఇసుక మాఫియా అగడాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వేసవిలో స్విమ్మింగ్ పూల్స్‌లో...
# పిల్లల సందడి
### ఈత అంటే పిల్లలకు భలే క్రేజీ

**సూర్య హుజురాబాద్**



వేసవికాలంలో పిల్లలకు ఆటలన్నా.. ఈత అన్న భలే ఇష్టం... పిల్లల ఈత సరదా తీర్చడానికి తల్లిదండ్రులు సమీపంలోని ఈత కొలనులు (స్విమ్మింగ్ పూల్స్) వద్దకు వెళ్తుండడంతో అవన్నీ పిల్లలతో సందడిగా మారాయి. వార్షిక పరీక్షల అనంతరం వచ్చే సెలవులు ఎక్కువ కాలం ఉండడం పిల్లలకు పాఠశాలకు వెళ్లే అవసరం ఉండక పోవడం ఆటపాటలపై ఆసక్తి చూపుతారు. ఆటల్లో క్రికెట్ షటిల్ హాకీ లాంటివి కొంతమంది ఇష్టపడుతుండగా ఈత అంటే మాత్రం అన్ని వర్గాల పిల్లలు ఇష్టపడతారు. ఈత వలన మంచి వ్యాయామం కలుగుతుండడంతో తల్లిదండ్రులు సైతం పిల్లలకు ఈత నేర్పించడానికి ఆసక్తి చూపుతారు. గ్రామాల్లో అయితే బావులు, చెరువుల వద్ద పిల్లలకు ఈత నేర్పితే హుజురాబాద్ లాంటి పట్టణంలో స్విమ్మింగ్ పూల్స్ లో పిల్లలకీత నేర్పించడం తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు దీంతో (మిగతా 2లో)

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం



**సూర్య రాజన్న సిరిసిల్ల**

- ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు
- గత 6 మాసాల క్రితమే ప్రత్యేక ప్రణాళిక
- త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు

వివరాలు 8లో....

# సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు నమ్మవద్దు

**-094755455869 గల ఫోన్ నెంబర్ నుండి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్ లను నమ్మవద్దు**
**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సూర్య రాజన్న సిరిసిల్ల**
జిల్లాలో వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలను, 094755455869 గల ఫోన్ నెంబర్ నుండి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్ లను జిల్లా అధికారులు,సిబ్బంది, ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.జిల్లా కలెక్టర్ పేరిట మోసపూరిత మేసేజ్ లు, పలు తప్పుడు కథనాలు, వాట్సాప్, ఫేస్ బుక్ మరియు వివిధ సోషల్ మీడియాల్లో ప్రచారం అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, ప్రజలు వీటిని ఎవరూ నమ్మవద్దని అలాగే ఈలాంటి మేసేజ్ లు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై

# పోలీసులు కొరడా..

(మొదటి పేజీ తరువాయి)

పై విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల్ఫ్ మోసాలపై గత సంవత్సరం 43 కేసులు ,ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు.నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం,ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే సదరు ఏజెన్సీల రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారి పై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.విదేశాల్లో ఉద్యోగాల కోసం,





ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని,జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందాలని ఆయన సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని కోరారు.

# వేసవిలో స్విమ్మింగ్ పూల్స్‌లో...పిల్లల సందడి

(మొదటి పేజీ తరువాయి)

హుజురాబాద్ పట్టణంలోని క్లబ్ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ పిల్లలతో నిండింది. ఉదయం సాయంత్రం వేళలో పిల్లలకు స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టడానికి అవకాశం ఇస్తారు. తమ పిల్లల ను తీసుకొని స్విమ్మింగ్ పూల్ కు వచ్చి వారికి ఈత నేర్పించడానికి తల్లిదండ్రుల ఆసక్తి చూపుతున్నారు.

**ఈత వల్ల లాభాలు....**

ఉత్తమమైన వ్యాయామం. ఈత కొట్టడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా వస్తుంది మానసిక అలసట తగ్గుతుంది ఆస్తమా నిద్రలేమి ఉండదు. బరువు



తొందరగా తగ్గుతారు, మానసిక ప్రశాంతత లభిస్తుంది మహిళల కు ఎముకల ద్రవ్యరాశి పెంచుతుంది ఈత వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చు కావడంతో త్వరగా బరువు అవుతారు.

### స్విమ్మింగ్ అంటే ఇష్టం.... కార్తికేయ

ఆటల్లో నాకు స్విమ్మింగ్ అంటే ఎంతో ఇష్టం అందుకే మా తల్లిదండ్రులతో కలిసి స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడతారని హుజురాబాద్ కు చెందిన కార్తికేయ అన్నారు.



### సంతోషంగా ఉంది... విధాత్రి

స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతున్నానని ఈత కొట్టడం వల్ల ప్రశాంతంగా సంతోషంగా ఉంటుందని పెద్ద పాపయ్యపల్లికి చెందిన విధాత్రి అంది.



# ప్రణవ్ బాబును విమర్శించడం తగదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పై విమర్శలు చేయడం తగదని, ఆ స్థాయి తుమ్మేటి సమ్మిరెడ్డికి లేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సమ్మిరెడ్డి తన అనుచరులతో పెట్టిన ప్రెస్ మీట్ ను కాంగ్రెస్ నాయకులం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమ్మిరెడ్డి తన స్వలాభం కోసం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడారని, ప్రణవ్ మంచి తనంతో పార్టీలోకి తీసుకుంటే తిరిగి ప్రణవ్ పైనే ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.



ఇక్కడ కొంత మంది పదేపదే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేరు ను ప్రస్తావి స్తున్నారని, ఎమ్మెల్సీ వెంకట్ హుజురాబాద్ కాంగ్రెస్ లో చిచ్చు పెట్టాలని చూస్తున్నారా లేక ఎమ్మెల్సీని అడ్డుపెట్టు కొని ఇక్కడ నాయకులు ఇలా చేస్తున్నా రో అర్థం కావడం లేదన్నారు. కొంత మంది ప్రణవ్ మీద ఆరోపణలు చేస్తూ వాట్సాప్ స్టేటస్ లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నప్పటికీ ప్రణవ్ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చాలామంది సీనియర్లు పార్టీ పటిష్టత కోసం ప్రయత్నం చేస్తున్నారని, కొంత మంది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు వెళ్లడం జరుగుతుందని, వారి వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రణవ్ పై విమర్శలు చేసే నాయకులు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అమ్ముడుపోయారా అని ఆయన ప్రశ్నించారు. ప్రణవ్ పై అసత్య ప్రచారాలు చేసిన, పార్టీకి ఇబ్బందులు తలెత్తేలా వ్యవహరించిన చూస్తూ ఊరుకోమని అన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయము నందు ఆదివారం 55 మంది హనుమాన్ దీక్ష పరులకు ఆర్జీ-3 జీఎం నరేంద్ర అలివేణి-సుధాకరరావు దంపతులు అన్నదానం (బిక్ష ) ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీనివాస్, ప్రసాద్, సందీప్,తిరుపతి,రవి, లక్ష్మణ్ తో పాటు ఇతర హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థంగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామం చెందిన కీర్తిశేషులు మామిడి రాజేశం జ్ఞాపకార్థంగా కుమారుడు మామిడి సంతోష్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో సిమెంట్ బెంచీలు-2,సెంటినరీ కాలనీ లో ఫ్రెండ్స్ కేఫ్ వద్ద ఒక సిమెంట్ బెంచీలు, మరియు జూలపల్లి వద్ద ఒక సిమెంట్ బెంచీ ఏర్పాటు చేయడం జరిగింది.

## తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**సూర్య,రాయికల్**



మండలం లోని యునైటెడ్ వారియర్స్ యూత్ కొత్తపేట గ్రూప్ సభ్యులు తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు.గ్రామానికి చెందిన మ్యాడరపు అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా,చలించిన తోటి మిత్రులు మృతుని కుటుంబానికి 8,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రాజేశం గౌడ్,ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,నాయకులు ప్రవీణ్,శేఖర్, యూత్ సభ్యులు శ్రీనివాస్,ఉదయ్, తిరుపతి, సుదీప్,ప్రవీణ్,రాజు,నాగరాజు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోవటములను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**



క్రీడాకారులు గెలుపోవటములను స్ఫూర్తిగా తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కీ.శే దారబోయిన లింగయ్య యాదవ్ స్మారక ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఆహ్వాన వాలీబాల్ పోటీలను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. పోటీలకు ఉమ్మడి జిల్లా వివిధ ప్రాంతాల నుంచి 24 జట్లు హాజరయ్యాయి. జూలపల్లి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం,మధూకర్ వారి తండ్రి జ్ఞాపకార్థం టోర్నీ నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు గెలుపోవటములను స్ఫూర్తిగా తీసుకొని గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమాదేవి,జడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు దండే వెంకటేశ్వర్లు, మాజీ,సర్పంచులు,ఉపసర్పంచులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు కేరాఫ్ లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్

## -ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింస్ట్ ఇస్రో డాక్టర్ టీ.పీ. శశికుమార్

## విద్యతో పాటు సామాజిక సేవ అందిస్తున్న లక్ష్మీ విద్యాసంస్థలు

### -మాజీ మంత్రి ఎమ్మెల్యేగంగుల కమలాకర్

## సెక్యూలర్ మ కాపుడుతున్న లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్

### - ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారు యాదగిరి శేఖర్రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థుల బంగారు భవిస్యత్కు బాటులు వేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింగ్ ఇస్రో డాక్టర్ టీ.పీ. శశికుమార్ అన్నారు. ఆది వారం నగరంలోని రజ్వీచమాన్ ని రిజ్వీచమాన్ లో లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన ఐదవ బ్రాంచి ని మాజీ మంత్రి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు. ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్రావు, సిద్దార్ధ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్రెడ్డి, ఐవీవై ఇంటర్నేషనల్ స్కూల్స్ అదినేత పసుల మహేష్ ట్రస్మా సురేందర్, లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ . ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింగ్ ఇస్రో డాక్టర్. టీ.పీ. ఈకుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ టీ.పీ. శశికుమార్ మాట్లాడుతూ





ఎలా చదవాలి, ఎలా నేర్పాలి. పిల్లలకు అర్ధమ య్యేలా చదివించడం. నేర్పించడం ఎలా అనే పుస్తకాలు తన వద్దఎన్నో ఉన్నాయని అవి పిల్లల కు చదవు చెప్పడంలో ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు సివిల్ సర్వీస్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉ టుందన్నారు. నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నైతిక విలువలను క్రమశిక్షణను నేర్పించి వారిని సమా జంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేసినప్పట్ నుండి విద్యార్థులు బంగారు భవిష్యత్కు బాటులు వేస్తున్నాయన్నారు. పిల్లలకు సామాజికే సేవ అవగాహన కల్పించడం అభినందనీయం అలాగేఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాట్లు చేసినప్పటి నుండి విద్యార్థులు బంగారు భవిష్యత్కు బాటులు వేస్తున్నాయన్నారు. ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అందించాలనే లక్ష్యంతో ముందుకు లక్ష్యందుకు వెళ్లుతుందని తెలిపారు. దేశంలో సెక్యూలర్ ను కాపాడాటానికి మేధవులు కష్టపడుతున్నారు. కొందురు రాజకీయనాయకలు దీన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ మాట్లాడుతూ శశికుమార్ ప్రభావంతో చాలా మంది విద్యార్థులు సివిల్ సీర్వీస్ లో చేరారని తెలిపారు. ఉపాధ్యాయులే రేపటి పౌరులను తయారు చేస్తారనే నమ్మకంతో, ఆయన ఉపాధ్యాయ శిక్షణా సమావేశాలను నిర్వమించారని తెలిపారు. ప్రభావంతమైన బోధన, విద్యాపద్ధతలను భోధిస్తారని తెలిపారు. లక్ష్ విద్యాసంస్థల అధ్వర్యంలో ఐదవ బ్రాంచ్ అన్నారు. హైదరాబాద్లో రెండు బ్రాంచీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్లో 3 పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్స్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ పాటిస్తూ నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలపారు. విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బోధనతో పాటు ప్రయోగాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ఎంతో ఉపయుక్తమైన గ్రంథాలయం, ప్రయోగశాలలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ పాఠశాల ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే దిశగా సంపూర్ణ దృక్పథంతో విద్యా ప్రమాణాలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను తీర్చేలా నెలకొల్పిన గ్రంథాలయం, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రయోగశాల ఉ న్నాయన్నారు. వీటితో పాటు విద్యార్థులకు స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి విజ్ఞాన సదస్సులు, ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులను అన్నిరంగాల్లో తీర్చిదిద్దేలా నిర్వహిస్తున్నందున పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిలో రాణిస్తున్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర యాదగిరి సునీల్ రావు పురోహితులు పురాణం మహేశ్వ ర్ శర్మ, మఫ్తి ఘయాజ్ మోసిన్ మౌలానా ఖాజా కలీముద్దీన్, ముఫ్తీ అలీం .ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మన సంస్కృతిని పరిరక్షించుకోవాలి

### -కాకతీయ యూనివర్సిటి ప్రొఫెసర్ మారోజు స్వర్ణలత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మన సంస్కృతి, సంప్రదాయలను పరిరక్షించుకోవాలని కాకతీయ యూనివ ర్సిటి ప్రొఫెసర్ మారోజు స్వర్ణలత అన్నారు. ఆదివారం కరీంనగర్లోని ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్లో కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ వధువరుల పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గోన్న ఆమె మాట్లాడుతూ మన దేశ సనాతన ధర్మాలు గొప్పవన్నారు. ఆ్యంది వచ్చిన శాస్త్రసంకేతికతలను అందిపుచ్చుకుంటునే మన సంస్కృతి సంప్ర దాయలను గౌరవించుకుంటు వాటిని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోస యేషన్ గౌరవ అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి, జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరాచారి, ఉపాధ్యక్షులు గద్దె సత్యనారాయణ, కోశాధికారి యాస్వాడ అంజయ్య, సంయుక్త కార్యదర్శి బండ్ల శివప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మున్నూరుకాపు పోచమ్మ బోనాలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామంలో మున్నూరు కాపు కుల సోదరులు ఘనంగా పోచమ్మ బోనాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం ప్రతి ఇంటి నుండి బోనాని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పిం చారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరిం తలు డప్పు చప్పుల మధ్య ఘనంగా ఊరేగింపు ఊరేగించారు. గ్రామస్తు లంతా ఆలయానికి చేరుకొని వర్షాలు బాగా కురవాలని పాడిపంటలతో ఇంటిల్లిపాలిది సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పర్శయ్య, పురం శెట్టి బాలయ్య, పరశురాములు, పవన్ ,యువ నాయకుడు పురం శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతల రామాయణం నాటిక ప్రదర్శన

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో చిరుతల రామాయణం నాటిక ప్రదర్శనను శనివారం ప్రారంభించారు. చిరుతల రామాయణం గురువు గొల్ల కనకయ్య ఆధ్వర్యంలో కళాకారులతో మూడు రోజులపాటు నాటికను ప్రదర్శించనున్నట్లు బృందం సభ్యులు తెలిపారు. 23 మంది కళాకారులు వివిధ పాత్రల్లో వేషధారణ చేసి నాటిక ప్రదర్శనను కళ్ళకు కట్టినట్టు పద్యాలు పలుకుతూ ప్రదర్శించారు. నాటిక ప్రదర్శనను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండిపెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలను గుర్తు చేసేది చిరుతల రామాయణం అని, ప్రాచిన కలలను సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అందే స్వరూప, కళాకారులు గాగిరెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ సన్నిల వెంకటేష్, ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, చంద్రారెడ్డి, గట్టు మొగిలి, పూర్వపు చిరుతల రామాయణ కళాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గుండ్లపల్లి లో ఆదివారం రోజున 2002- 2003 విద్యా సంవత్సరానికి చెందినటువంటి పదవ తరగతి విద్యార్థులు వీరు గుండ్లపల్లి లో గల గీత ఆశ్రమ పాఠశాలలో చదువుకున్నారు. ఆదివారం గుండ్లపల్లి లో సాయి గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు వారి యొక్క చదువుకున్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు అప్పటి విద్యార్థులు ఇప్పుడు వారు చేస్తున్నటువంటి వృత్తి వివరాలను ఒకరి ఒకరు పంచుకొని అప్పుడు చెప్పినటువంటి ఉపాధ్యాయులకు సన్మానం చేసి వారి యొక్క దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ రాజు ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి. బూట్ల శ్రీనివాస్. సంపత్. రవి. ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు విద్యార్థులు బిల్ల గోపి రాజేందర్ రాజేందర్ శీను లింగారెడ్డి కర్ణాకర్ శ్రీధర్ విజయ్ కుమార్ అనిత పరమేశ్వరి నీరజ మల్లేశ్వరి ర విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగుల జావ పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం అమ్మ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 29 వ రోజు త్రాగునీరు సరఫరా, రాగుల జావ పంపిణి చేశారు. కీర్తిశేషులు సుగురు ప్రేమ్ సాగర్ ల జ్ఞాపకార్థం వారి కూతురు సుగురు ప్రత్యూష (గిర్దావర్), కీర్తిశేషులు మేదరి నారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు మేదరి బ్రహ్మ శివరాం, మనుమడు మేదరి అద్వైత్ నందన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. మాకు ఈ అవకాశాన్ని కల్పించిన సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అదుపు తప్పి ఆటో బోల్తా

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎమ్డి కాలనీ ఫీష్ కాలనీ వద్ద ఆటో అదుపు తప్పి ప్రమాదం జరిగింది స్థానికుల వివరాల ప్రకారం కే శ్రీని వాస్ ,ఉపేంద్ర తల్లి కొడుకు ఇద్దరు నూస్తులపూర్లో కూలి పని ముగిం చుకొని కోతిరాంపూర్ లోని తమ ఇంటికి బయలుదేరారు. చేపల కాలని కి మూల మలపు వద్దకు రాగానే ఆటో అదుపు తప్పి ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు ఈ ప్రమాదం లో తల్లి కొడుకు కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్సు వచ్చి అస్పత్రికి కి తరలించారాని తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

### -రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య కోరుట్ల**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డీవిజన్ కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు.అనంతరం అసోసియేషన్ ముద్రిం చిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించి సంఘ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అభినందించారన్నారు.సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో



ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపా లిటీల్లో వృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాల ని,టాస్కా కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని ,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రంలో రాబోయే ప్రభుత్వం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా కౌన్సెలింగ్ అధికారి హన్మం త్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్ ,రాజయ్య,సాబితలి, లక్ష్మీకాంతం, గంగారాం,శ్రీరాములు,వెంకటేశ్వరరావు,కోరుట్ల,క థలాపూర్,మేడి పల్లి మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుబాయిలో ట్రావెల్ బ్యాన్ అయిన జిల్లా యువకుడు

### -ఆందోళనలో కుటుంబ సభ్యులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణం లోని కటికెవాడ కు చెందిన గొల్లపెల్లి రాజేష్ (39) అనే యువకుడు బతుకుదెరువు కోసం గత డిసెంబర్ లో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్ళాడు. ఎంప్లాయిమెంట్ వీసా ఉన్నప్పటికీ, సరైన ఉద్యోగం లేక ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా ఒక ముఠా మోసపూరిత మాటలు నమ్మి అక్కడ కేసులో ఇరుక్కుపోయాడు. అక్కడి బ్యాంకు లో ఖాతాను తెరిపించి ఒక ముఠా రాజేష్ ను నమ్మించి అతనితో ఆ అకౌంట్ ద్వారా లావాదేవీలు నిర్వహించారు. అనుమానాస్పద బ్యాంక్ అకౌంట్లను గురించి దర్యాప్తు కోసం దుబాయి పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు పూర్తి అయ్యేవరకు దుబాయి దాటి వెళ్లకుండా రాజేష్ పై ట్రావెల్



బ్యాన్ (ప్రయాణ నిషేధం) విధించారు. దుబాయిలో బ్యాంకు మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన రాజేష్ ను రక్షించాలని అతని కుటుంబ సభ్యులు పలువురు నాయకులను కలిశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తగిన సహాయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయానికి ఈనెల 18న వైర్ లెస్ మెసేజ్ పంపించారు. రాజేష్ తండ్రి పక్షవాతంతో మంచాన పడగా తల్లి గత కొన్ని రోజులుగా ఆహారం తీసుకోక అనారోగ్యానికి గురైంది. భార్య తన పిల్లలు రాజేష్ కోసం ఎవరిని కలవాలో అర్థం కాలేని స్థితిలో ఆందోళన చెందుతున్నారు. ఆహారం కోసం కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నామని అప్పుల బాధ తట్టుకోలేక విలపిస్తున్నారు. ఎవరైనా దయతలిచి రాజేష్ ని ఇండియాకు తీసుకురావాలని, లేని ఎడల కుటుంబ సభ్యులు అందరం కలిసి ఆత్మహత్యకు సిద్ధపడతామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి చేయూత

**సూర్య, రాయికల్**


రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాదారపు అనిల్ కుమార్(22)అనే యువకుడు కడెం వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోయాడు.కాగ మృత్తునికి భార్య,7 నెలల కూతురు ఉన్నారు.విషయం తెలుసుకున్న రాయికల్ కు చెందిన ఇన్నోవేటర్స్ వెల్ఫేర్ సొసైటీ గ్రూప్ సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరం అని, వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని, హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు.దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని,మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాశిరెడ్డి మారుతీ, మహర్షి,రాజేష్,అవినాష్,రఘువంశీ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేలనాలతో ఒత్తిడి దూరం

### -డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



పూర్వ విద్యార్థులు గురువుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో జిల్లా కు చెందిన ప్రముఖ సైకాలజిస్టు స్పెషల్ ఎడ్యుకేటర్ డా అట్ల శ్రీనివాస్ రెడ్డి ని శాలువ తో సత్కరించా రు. ఆదివారం రోజున గాగిల్లాపూర్ ఉన్నత పాఠశాలలో సరిగ్గా 20 సంవత్సరాల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో అతిధిగా డా అట్ల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేనున్నానే స్నేహితుల మాటతో ప్రపంచాన్నే జయించవచ్చు. పాఠశాల స్థాయి స్నేహమే కల్మషం లేని స్నేహం, మానసికంగా ఒక ఉల్లాసం, నూతనోత్తేజాన్ని కలిగించడానికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతగానో దోహదం చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నాడి సత్యనారాయణ రెడ్డి, కొమరి మల్లేశం, అంతయ్య, బాలాజీ సింగ్ అన్నాడి వెంకట్ రెడ్డి పాపి రెడ్డి జ్యోతి, లక్ష్మీబాయి పూర్వ విద్యార్థులు అంతం సతీష్ కుమార్, చింతలపల్లి మౌనిక రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీపీ అగంతపు రవళి

**సూర్య మల్యాల**



ఇటీవల నూతన ఎంపీపీగా ఎన్నికైన రవళి వంశంధర్ ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి చొప్పదండి నియోజకవర్గం యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అల్లూరిరాజేశ్వరరావు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మల్యాల**



మండలంలోని తక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న రోజులను ఒకరికొకరు గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను సన్మానించారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాయికల్**



మండలంలోని భూపతిపూర్ గ్రామం లోని ముదిరాజ్ సంఘ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా రొండ్ల రాజేశం,ఉపాధ్యక్షు లుగా కట్ట రాజయ్య, కోశాధికారిగా జికురు లక్ష్మీనారా యణ,కోలకానిగా కట్ట ప్రసాద్,సలహాదారులు తునికి రాజేశం, గాజుల బక్కయ్య,రొండ్ల రమేష్,రుద్రవేణి సురేష్ ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికలు సంఘ సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామ దేవతకు ఘనంగా బోనాల మహెూత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఆదివారం గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు. స్థానిక అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో మహిళలు,కుల సభ్యులు తమ ఇంటిల్లిపాది పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని,పాడి పశువులు మంచిగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలను వండుకొని మహిళల భక్తులు డప్పు చప్పుల మధ్య పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ,పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు.ఈ సందర్భంగా ద్యావతి పూజారులు చేసిన విన్యాసాలు,ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు,గ్రామ మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, యూత్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుడు దుర్మరణం

## -రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి -ఆందోళనకు దిగిన కార్మికులు

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-11వ బొగ్గు గనిలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న రాసపెల్లి నాగరాజు (30) శనివారం రాత్రి 11 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే సెకండ్ షిఫ్ట్ విధులు ముగించుకొని మోటారు సైకిల్ పై మంథని కొత్త రోడ్డు ద్వారా పట్టణంలోని జవహర్‌నగర్‌లోని ఇంటికి తిరిగి వెళ్తుండగా జనగామ గ్రామ శివారు సమీపంలో రోడ్డుపై నిలిచి ఉన్న లారీని ఢీ కొనడంతో జరిగిన ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఇందుకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలంటూ



ప్రమాద ఘటన జరిగిన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. జిఎం ఘటనా స్థలానికి రావాలంటూ కార్మికులు డిమాండ్ చేస్తూ ఆదివారం తెల్లవారుజాము 4.30 నిమిషాల వరకు రోడ్డుపై బైఠాయించారు. స్థానిక టూ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనలను విరమింప చేశారు. ఇదిలా ఉండగా మృతుని తండ్రి పోచం ఓసీపీ-3 లో కార్మికుడిగా పనిచేస్తూ అనారోగ్య కారణాల రిత్యా 2021లో నాగరాజుకు డిపెండెంట్? ఉద్యోగం వచ్చింది. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా జిడికె-11వ గనికి వెళ్ళే పాత రోడ్డును అధికారులు మూసివేసి, దాని స్థానంలో జిడికె-2వ గని మీదుగా జనగామ, సుందిల్ల, ముస్త్యాల గ్రామాల నుంచి మంథనికి వెళ్ళేందుకు కొత్త రోడ్డును అధికారులు నిర్మించారు. 11వ గనికి వెళ్ళేందుకు ఇదే ప్రధాన దారి కావడంతో నిత్యం బొగ్గు లారీలు, బస్సులు, ఇతర వాహనాలు నడుస్తుండడంతో కార్మికులు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. గడిచిన ఏడాదిన్నర కాలంలో ఈ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 10 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇంత జరుగుతున్న అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పలు రాజకీయ పక్షాల బాధ్యులు, కార్మిక సంఘాల నాయకులు కందుల సంధ్యారాణి, ఆరెల్లి పోచం, మోదుల సంపత్, యాదగిరి సత్తయ్య, కోమళ్ళ మహేశ్, భూపాల్?, మెండె శ్రీనివాస్, తోకల రమేశ్‌తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

# ఘటనతో ప్రమేమున్న వ్యక్తికి బిజెపికి ఏలాంటి సంబంధం లేదు..

## అతను బిజెపి కార్యకర్త కాదు

## -ఏసీపికి ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హనుమాన్ దీక్ష పరుల శోభయాత్ర సందర్భంగా శనివారం రాత్రి చోటు చేసుకున్న ఘటనలో ప్రమేయం ఉన్న వ్యక్తికి, బిజెపికి ఏ లాంటి సంబంధం లేదని, అతను బిజెపి కార్యకర్త కూడా కాదని, ఈ విషయం లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదివారం బిజెపి నేతలు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ , ఏసిపికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు భాససత్యనారాయణ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉప్పరపల్లి శ్రీనివాస్, నాగసముద్రం ప్రవీణ్, ఎన్నం ప్రకాష్, రవి తదితరులు ఏసీపీని కలిసి సమస్యను విన్నవించి ఫిర్యాదు చేశారు.




ముఖ్యంగా హనుమాన్ దీక్షపరుల శోభయాత్రలో ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని ప్రయత్నాలు చేశారన్నారు. కత్తి తిప్పడం లాంటి ఘటనతో శోభయాత్రలో ఉద్రిక్తత పరిస్థితులు వచ్చాయని తెలిపారు. అనవసర వివాదాన్ని సృష్టించిన అరాచక శక్తులకు బిజెపికి, హనుమాన్ దీక్ష నిర్వాహకులకు ఎలాంటి సంబంధం లేదని, కొన్ని ఫేక్ మీడియా సంస్థలు, సోషల్ మీడియా గ్రూపులు పనికట్టుకొని ఈ విషయంలో బిజెపి పై బురద జల్లడానికి ప్రయత్నం చేస్తు, బద్నాంచేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న ఫేక్ మీడియా సంస్థలపై, సోషల్ మీడియా గ్రూపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా ఏసీపి ని కోరారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాన్ని సర్క్యులేట్ చేస్తున్న తెలుగు స్క్రైబ్ పోస్ట్ కాపీని ఫిర్యాదు వెంట జతపరిచారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

## -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

ఇటీవల ఉపాధి హామీ పనుల్లో మట్టి బెడ్డలు కూలి మృతి చెందిన కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మారుపాక రాజవ్వ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.గాయాలైన కూలీలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు రక్షణ కల్పిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చెపూరి గంగాధర్,పల్లం నర్సయ్య, నాలుక సత్యం, రవీందర్ రెడ్డీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గుండ్లపల్లి లో ఆదివారం రోజున 2002- 2003 విద్యా సంవత్సరానికి చెందినటువంటి పదవ తరగతి విద్యార్థులు వీరు గుండ్లపల్లి లో గల గీత ఆశ్రమ పాఠశాలలో చదువుకున్నారు.ఆదివారం గుండ్లపల్లి లో సాయి గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు వారి యొక్క చదువుకున్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు అప్పటి విద్యార్థులు ఇప్పుడు వారు చేస్తున్నటువంటి వృత్తి వివరాలను ఒకరి ఒకరు పంచుకొని అప్పుడు చెప్పినటువంటి ఉపాధ్యాయులకు సన్మానం చేసి వారి యొక్క దీవెనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ రాజు ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి. బూట్ల శ్రీనివాస్. సంపత్. రవి. ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు విద్యార్థులు బిల్ల గోపి రాజేందర్ రాజేందర్ శీను లింగారెడ్డి కర్ణాకర్ శ్రీధర్ విజయ్ కుమార్ అనిత పరమేశ్వరి నీరజ మల్లేశ్వరి ర విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఎలక్షన్‌లో బీసీలకు స్థానం కల్పించాలి

**సూర్య వీణవంక**



పంచాయతీరాజ్ ఎలక్షన్ లో బీసీలకు స్థానం కల్పిం చాలని బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దుల ప్రశాంత్ తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దుల ప్రశాంత్ మాట్లాడుతూ రానున్న పంచాయతీరాజ్ ఎలక్షన్ లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని అన్నారు. ఆర్థికంగా, అభివృద్ధి రంగాల్లో వెనుకబడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క లు పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు.

# వీణవంక అంబేద్కర్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని మాదిగ కులస్తులు వీణవంక గ్రామ అంబేద్కర్ సంఘాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా దాసారపు రమేష్, ఉపాధ్యక్షునిగా దాసారపు శ్యామ్, ప్రధాన కార్యదర్శి గా వేల్పుల కుమార్, కార్యదర్శిగా దాసారపు రాజమౌళి, కోశాధికారిగా దాసారపు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులుగా దాసారావు రాజేంద్ర ప్రసాద్, సలహాదారుగా పులాల శంకర్, ప్రచార కార్యదర్శిగా దాసారపు కొమురయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం కమాన్పూర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందిన రాజశేఖర్ (30)అనే యువకుడు మృతి చెందాడు. వ్యక్తిగతపని నిమిత్తం ఇంటి నుండి కరీంనగర్కు వస్తున్న క్రమం లో అతివేగంగా డివైడర్‌కు ఢీకొన డంతో తలకు దెబ్బలు తగిలి అక్కడికి ఇక్కడికే మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసులు సంఘటన చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉపాధి హామీ కూలీల భద్రతకు చలువ పందిళ్ళు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పని చేసే చోట చలువ పందిళ్ళను ఏర్పాటు చేయడంతో పాటు చల్లని నీరును అందిస్తున్నామని ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. కూలీలకు రక్షణ కల్పించేలా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉన్నాయన్నారు. చెరువు పనుల్లో ఎక్కువ రోజులు పని జరుగుతుండడంతో గుడిసె లాగా పందిర్లను ఏర్పాటు చేశామన్నారు.కాలువల పనుల వద్ద షేడ్ నెట్స్ ఏర్పాటు చేసి కూలీలు సేద తీరేందుకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. కూలీల భద్రతకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు.

# అదుపు తప్పి ఆటో బోల్తా

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎమ్‌డి కాలనీ ఫీష్ కాలనీ వద్ద ఆటో అదుపు తప్పి ప్రమాదం జరిగింది స్థానికుల వివరాల ప్రకారం కే శ్రీని వాస్ ,ఉపేంద్ర తల్లి కొడుకు ఇద్దరు నూస్తులపూర్‌లో కూలి పని ముగిం చుకొని కోతిరాంపూర్ లోని తమ ఇంటికి బయలుదేరారు. చేపల కాలని కి మూల మలపు వద్దకు రాగానే ఆటో అదుపు తప్పి ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు ఈ ప్రమాదం లో తల్లి కొడుకు కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్సు వచ్చి అస్పత్రికి కి తరలించారాని తెలిపారు.



ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 27 మే 2024




# తెలంగాణ ప్రజలను అవమాన పరుస్తున్న కేటీఆర్

## - కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

సూర్య రాజన్న సిరిసిల్ల.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం కేటీఆర్ తెలంగాణ ప్రజలను అవమాన పరుస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మాట్లాడుతూ బిట్స్ పిలానీలో చదివిన తమ అభ్యర్థి గొప్పోడు అంటూ తెలంగాణలో చదివిన మేధావులను విద్యార్థులను కేటీఆర్ అవమానపరుస్తున్నాడని విమర్శించారు. ఇక్కడి ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో చదివిన ఎంతోమంది మేధావులు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేని తండ్రి, కొడుకు,అల్లుడు మతిభ్రమించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. తమ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కష్టపడి పైకి వచ్చాడని, బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలని ఆయన కోరారు. కేటీఆర్ కు బడుగు బలహీన వర్గాల అభ్యర్థులు కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణలో రైతులకు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం ప్రారంభించి చామని,దశలవారీగా దొడ్డ వడ్లకు కూడా బోనస్ ఇస్తామని కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల, గాలి దుమారాల వల్ల కరెంటు పోతే కూడా కాంగ్రెస్ వస్తే కరెంటు పోయిందని విమర్శించే హీనస్థితికి కేటీఆర్, కెసిఆర్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు దిగజారడం దురదృష్టకర రమని ఆయన అన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాడని, అన్న మాట నిలబెట్టుకునే మొగోడు సీఎం రేవంత్ రెడ్డి అని కేకే మహేంద ర్ రెడ్డి స్పష్టం చేశారు. సిరిసిల్ల నియోజ కవర్గంలో కేటీఆర్ చేసిన ప్రత్యేక అభివృద్ధి ఏమీ లేదన్న మహేందర్ రెడ్డి, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరిగినట్టుగానే సిరిసిల్లలో కూడా జరిగిందన్నారు. కేటీఆర్ సిరిసిల్లలో చేసింది అవినీతిని పెంచి పోషించడం, ఇసుక స్మగ్లింగులు ప్రోత్సహించడం, మాఫియాకు మద్దతు ఇవ్వడం తప్ప ఇంకో అభివృద్ధి జరగలేదని అన్నారు. శనివారం సిరిసిల్ల నియోజకవర్గం లో వచ్చిన ఈదురు గాలులకు నష్టపోయిన వారికి పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరామన్న కేకే మహేందర్ రెడ్డి,త్వరలోనే అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - చిన్ననాటి జ్ఞాపకాలు... సరదాగా ముచ్చట్లు

సూర్య, వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని మహాదేవ బ్యాంక్వెట్ హాల్లో ఆదివారం శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాల 1999-2000 "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమ రూప కల్పనకు యామ బాబు,నక్క శ్యాం కుమార్,నెరెళ్ల రాధిక,నెరెళ్ల దేవిక, ఎనుగంటి శివ ప్రసాద్ ,రాపర్తి సాయి కృష్ణ,ఒటరికారి రజని,ఎం డి షాదుల్లా,ఆరెల్లి నరేష్, పొలాస కృష్ణ, కరీంనగర్ సంతోష్, గంగాధర్,బొడిగె దీపక్ ల ప్రతి చొరవ తో ఏర్పాటైన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మిత్రులందరూ ఆత్మీయ పలుకరింపులతో, ఒకరి విజయ/విషాద గాథలను పరస్పరం ఒకరినొకరితో పంచుకొని గతాన్ని గుర్తు చేసుకొని రోజంతా తమ తమ వృత్తి, విధుల ను,వ్యాపారాలను సైతం వదిలి సరదాగా గడిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ముందుగా ఎవరి పనుల్లో వారు ఎంత తీరికలేకుండా ఉన్నా, మనమందరం ఒకసా రి కలుద్దామనే నా కోరిక మేరకు విచ్చేసిన మిత్రులందరికీ, దూర ప్రాంతం నుండి విచ్చేసిన అప్పటి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేస్తూ.... మరపు రానిది, మళ్ళీ తిరిగి రానిది బాల్యమేనని,చదువుకునే రోజుల్లో చేసిన అల్లరిని మిత్రులందరి సమక్షంలో ఇలా ఒకే వేదికపై కలిసి పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం ఉపాధ్యా య బృందం మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ తమ వృత్తుల్లో,వ్యాపారాల్లో,ఉద్యోగాల్లో స్థిరపడి ప్రయోజకులు కావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని మీ పిల్లల్లో కూడా అలవడేటట్లుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు తమ గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎగొళ్ళ నాగరాజు,గురువులు పారువెల్లి శ్రీనివాస్,యెల్ల పోశెట్టి,జగన్మోహన్,గోపన్నగారి శివకుమార్,సరళ లతో పాటు పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో ఎమ్మెల్యే ఆదిని సన్మానించిన ముప్పిడి సోదరులు

సూర్య,వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విదేశీ పర్యటన ముగించుకొని పట్టణానికి విచ్చేసిన నేపథ్యంలో ఆదివారం వేములవాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి శ్రీధర్,ముప్పిడి శ్రీనివాస్ సోదరులు మర్యాద పూర్వకంగా కలిసి,గజమాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రమాదం అంచున ఉపాధి హామీ పనులు

- నిలిపి వేసిన..ఎంపీడీఓ జయశీల..

సూర్య బోయినపల్లి



బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో ప్రమాదం అంచున ఉపాధి హామీ పనులను ఆదివారం ఎంపీడీఓ జయశీల పరిశీలించారు. మిడ్ మానేరు కాలువ ప్రక్కనే నడుస్తున్న ఉపాధి హామీ పనులను వెంటనే నిలిపివేసి ఉపాధి పనిని వేరే చోటుకు మార్చాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఆమె వెంట కార్యదర్శి సరిత, సిపిఎం పార్టీ నాయకులు గురజాల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## వ్యభిచార నిర్వాహకురాలు పై కేసు నమోదు

సూర్య రాజన్న సిరిసిల్ల.

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్న చందా అరుణ(29) అనే మహిళ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. తంగళ్ళపల్లి మండలంలో చందా అరుణ అనే వ్యభిచార నిర్వాహకురాలు చందా నందిత(22) అనే యువతితో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నదనే అనే సమాచారం మేరకు తంగాలపల్లి ఎస్.ఐ తన సిబ్బందితో తనిఖీలు చేయగా రాహుల్ యాదవ్ అనే వ్యక్తి పట్టుపడ్డాడని తెలిపారు.వీరిని అదుపులోకి తీసుకొని వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలాంటి వారి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు.21ఏళ్ల తర్వాత ఒకేసారి కలుసుకోవడం తో ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలను తెలుసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను కలిసి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు.అనంతరం గురువులను శాలువాలతో సన్మానించి వారి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కాయక్రమంలో పూర్వ విద్యార్థులు ముష్టం తిరుపతి,శోభన్,నవీన్,ప్రవీణ్,కదిరె లావణ్య,ప్రతిభ,శారద, మమత, ఉపాధ్యాయులురాజిరెడ్డి,శాబుద్దీన్,ప్రభాకర్,శ్రీహరి,చంద్రశేఖర్,కొండమాచా రి, సునీతారాని,వినయశీల తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ వసూళ్లకు పాల్పడిన మాజీ సర్పంచ్ రిమాండ్

సూర్యకోనరావుపేట



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో గతంలో విలేజ్ డెవలప్మెంట్ ఫండ్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన మాజీ సర్పంచ్ ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గతంలో గ్రామంలోని మూలవాగు నుండి ఇసుకను తరలించే ట్రాక్టర్ల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడి నిందితుడిగా నేరం నిర్ధారణ కావడంతో వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ ను కోర్టు ఆదేశాల మేరకు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

- ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు
- గత 6 మాసాల క్రితమే ప్రత్యేక ప్రణాళిక
- త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు



**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్రంలోనే ప్రపథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన,స్వయం అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ట్రాన్స్ జెండర్ ల ద్వారా నిర్వహించే మొట్టమొదటి పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది.జిల్లాలోని ట్రాన్స్ జెండర్ లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని గత ఆరు నెలల క్రితమే ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**వీ-హబ్ తో ఒప్పందం...**

ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీ-హబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

**పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్.ఓ.సీ...**

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవించేందుకు వారి పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్.ఓ.సీ) ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్ ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్ లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్రమాలు ఉన్నాయి.

**రూ. మూడు కోట్ల వ్యయం....**

పెట్రోల్ పంపు ను దాదాపు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి (నోడల్ ఆఫీసర్) లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

## చట్టం స్ఫూర్తితో ముందుకు వెళదాం

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయడానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

– లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ అధికారి(నోడల్ ఆఫీసర్)

## శాశ్వత ఉపాధికి మార్గం




జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. మాకు శాశ్వతంగా పని దొరుకుతుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటాం.

– బీ. మధుషా, సిరిసిల్ల

## ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం




ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆద్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

– పీ సుప్రియ, సిరిసిల్ల

### నిబంధనలకు విరుద్ధంగా

# లాడ్జీలు,హెూటళ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - అసాంఘిక కార్యకలాపాల నివారణకే లాడ్జీలు,హెూటల్లో ఆకస్మిక తనిఖీలు

## - జిల్లా ఎస్పీ : అఖిల్ మహాజన్

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణకే శనివారం రాత్రి సమయంలో వేములవాడ పట్టణంలోని పలు లాడ్జీలు, హెూటళ్లపై జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న హెూటళ్లలో,లాడ్జీలలో అసాంఘిక కార్యాలపాలకు,చట్టవ్యతిరేకమైన చర్యలకు తావులేకుండా శనివారం రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, లాడ్జీలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర గుర్తింపు కార్డులు తప్పకుండా తీసుకోవాలని,లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సివస్తుందని, ఎవరైనా కొత్తవారు/ అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

**తంగళ్ళపల్లి మండల కేంద్రలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు...**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చందా అరుణ (29 ) అనే మహిళ చందా నందిత (22) అనే యువతితో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తుందనే సమాచారాం మేరకు తంగళ్ళపల్లి ఎస్సై తన సిబ్బంతితో కలిసి తనిఖీలు నిర్వహించగా రాహుల్ యాదవ్ అనే వ్యక్తి పట్టుపడ్డాడని,వీరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.వ్యభిచారం నిర్వహిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.



## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

### -లూప్ లైన్లు పట్టించుకునేది ఎవరు?



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలో పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువకు వెళ్లే రహదారిలో ఒక ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. మేకల కొమురయ్య అనే రైతుకు చెందిన పొలం వద్ద 25 కె.వి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్ కాలువ ఒడ్డు పక్కన ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ గద్దె కాస్త ఒక పక్కకు ఒరిగిపోయి ఉంది. గద్దె ఒక పక్కకు ఒరిగి పోవడంతో ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడు పడుతుందో తెలియదు. ఈ క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు దిగువ భాగంలో రాళ్ల ఉంచి అధికాస్త పడిపోకుండా సపోర్ట్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో పలు విద్యుత్ లైన్లు కిందికి వేలాడుతున్నాయి. విద్యుత్ స్తంభాలు కాస్త వంగిపోయి ఉన్నాయి. ఈ మధ్యకాలంలో కోట్లాది రూపాయలతో ఒక కాంట్రాక్టర్ ఈ ప్రాంతంలో మిడిల్ పోల్ లు, లూప్ లైన్లు సరి చేయడానికి రావడం జరిగింది. ఈ పనులు జరుగుతున్న విషయాన్ని స్థానిక సిబ్బంది దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు.గత రెండు సంవత్సరాలుగా ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్, వంగిన విద్యుత్ స్తంభాల గురించి కనీసం అధికారులు అయినా ఇప్పుడు పట్టించుకోవాలని రైతుల కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ దర్ముల రాజసంపత్, మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి అన్నారు.

## నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిర్యాల కార్ నరేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం కాపువాడలోని ఆయన నివాసంలో నరేందర్ చిత్రపటానికి కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నరేందర్ మృతి బిఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ ఎల్లవేళలా ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలమాలతి సంపత్ రెడ్డి అనురాస్ కుమార్, బొల్లం లింగమూర్తి,గూట్ల శంకర్ చెల్లోజు శ్రీనివాస్, కోయల్కర్ మధు,మిడిదొడ్డి నవీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో గౌడ కులస్థులు ఎల్లమ్మతల్లి బోనాల జాతరలో భాగంగా మొదటి రోజు మారమ్మ బోనాలు, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్థులు ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను సర్వాంగ సుందరంగా తయారు చేసి నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరినట్టు గౌడ కులస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.